ఈ–పేపర్ తెలుగు డైలీ | 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

సోమవారం, జూన్ 15, 2026

# వానలు దంచికొట్టబోతున్నాయి..

## ఈ నెల 18 నుంచి వారం రోజుల పాటు గట్టిగనే పడతయట!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 15:** రాష్ట్రంలో ఈ నెల 18 నుంచి అంతటా దంచికొట్టే భారీ వానలు పడే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. సుమారు వారం రోజుల పాటు వానలు అస్సలు వదిలిపెట్టకుండా పడుతూనే ఉంటాయని అంచనా వేసిన్రు. మరీ ముఖ్యంగా ఉత్తర, ఈశాన్య జిల్లాలల్ల ఐతే వానలు గట్టిగనే ఉంటాయట. రాష్ట్రవ్యాప్తంగా ద్రోణి, అల్పపీడనం వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇంకో



నాలుగైదు రోజుల్లో ఉత్తర తెలంగాణ అంతటా నైరుతి రుతుపవనాలు గట్టిగ విస్తరించే ముచ్చట ఉందని అన్నారు. భారీ వానల హెచ్చరికల నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ఆఫీసర్లందరినీ గట్టిగనే అలర్ట్ చేసారు. వానలు పడి అంతా మునిగిపోయినంక హడావుడి చేయడం కంటే.. ముందే జాగ్రత్తలు పడడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ఊర్ల స్థాయి వరకు విపత్తుల నిర్వహణ టీంలు, సిబ్బంది అంతా సిద్ధంగా ఉండాలని మంత్రి ఆర్డర్లు వేశారు



ఈ నెల 18న తెలంగాణ కేబినెట్ భేటీ! 2



అమెరికా, ఇరాన్ డీల్- ప్రధాని మోదీ ఏమన్నారంటే? 2



ప్రపంచానికి ఊరట: అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం- హర్మూజ్‌పై ఆంక్షల ఎత్తివేత 2



మటన్ బిర్యానే తింటున్న మేక. ఇక మన పరిస్థితి ఏందంటున్న నెటీజన్లు.! 3




సమస్యలకు నిలయంగా మారిన అంబర్ పేటలో వివాదస్పద స్థలం

# అంబర్‌పేట నడిరోడ్డుపై 'మట్టికుప్ప' పంచాయితీ!

- ఐదేండ్లసంది అట్లనే వదిలేస్తారా?
- 'మతం' రంగు పూస్తే ఊరుకోం..
- పైసలిచ్చినాక లప్దా ఎందుకు?
- సర్కార్ కదలకపోతే 'బీజేపీ' రోడ్డెక్కుతుంది!
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సారు మాస్ వార్నింగ్...

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 15:** అంబర్‌పేట నడిరోడ్డుపై ఉన్న మట్టికుప్ప పంచాయితీ మల్ల మొదటికొచ్చింది. మహాకాళి గుడి కాడ ఐదెండ్ల సంది రోడ్డు మధ్యలో ఉన్న ఈ అడ్డంకులను తీసేయకుండా జనాన్ని ఇబ్బంది పెడుతున్నారని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి మాస్ వార్నింగ్ ఇచ్చారు. నిన్న ఆదివారం మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన నియోజకవర్గం సమావేశంలో ఈ నడిరోడ్డు లప్డాపై ఆయన ఘాటుగా స్పందించారు.

### ఎంతకాలం ఈ నరకం?

"ఐదేండ్ల సంది వాహనదారులు, ఇక్కడి జనం నరకం చూస్తున్నారు. నడిరోడ్డుపై మట్టికుప్ప పెట్టి వదిలేస్తే ఎట్లా? ఏమన్నా ప్రమాదం జరిగి ప్రాణాలు పోతే దానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుంది" అని కిషన్ రెడ్డి హెచ్చరించారు. ఈ పంచాయితీని తేల్చాలని రేవంత్ రెడ్డికి ఎన్నిసార్లు ఉత్తరాలు రాసినా సర్కార్ దగ్గర్నుంచి ఇప్పటిదాకా అస్సలు చలనం లేదన్నారు.



### పైసలిచ్చినాక ఇంకేంది లప్డా?

ఈ సమస్యకు కొంతమంది మతపరమైన రంగు పూయాలని చూస్తున్నారని, కానీ అసలు మ్యాటరు అది కాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. సదరు స్థల యజమానికి ప్రభుత్వం ఇప్పటికే రూ.2 కోట్లకు పైగా నష్టపరిహారం ఇచ్చిందన్నారు. పైసలు తీసుకున్న యజమాని కూడా ఆ విషయాన్ని ఎప్పుడో ప్రభుత్వానికి అప్పగించేశాడని తెలిపారు. అప్పట్లో ఇల్లు కూలగొడుతుంటే లేని అభ్యంతరం.. ఇప్పుడు అంతా అయిపోయాక, మజ్లిస్ నాయకులు దీనికి మతం రంగు పూసి రాజకీయం చేయాలని చూస్తున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు.

### సర్కార్ తేల్చకపోతే బీజేపీ రోడ్డెక్కుతుంది!

భూసేకరణ అయిపోయింది, సర్వీస్ రోడ్డు పనులు కూడా నత్తనడకన సాగుతున్నాయని, కార్పొరేషన్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జనం తిరిగే రోడ్డును వెంటనే క్లియర్ చేయకపోతే..

బీజేపీ పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి తాడో పేడో తేల్చుకుంటామని కిషన్ రెడ్డి హెచ్చరించారు.




# అంబర్‌పేటల మోగిన బడి గంట..

## సర్కారు స్కూల్‌లల్ల 'బ్రేక్ ఫాస్ట్' పెట్టిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 15:** ఎండకాలం సెలవులు అయిపొంగనే బడులు మల్ల తెరుచుకున్నయి. ఈసారి పిల్లలకు పొద్దుగాలనె తిండి పెట్టే 'బ్రేక్ ఫాస్ట్' స్కీమ్‌తో బడులు స్టార్ట్ అయినయి. ఇయ్యాల గోల్నాక డివిజన్‌లో ఉన్న లంక సర్కారు బడిల ఓ ప్రోగ్రామ్ పెట్టింన్రు. దీనికి మన అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సారు వచ్చి పిల్లలకు బుక్కులు పంచిన్రు.అట్లనే గదే చేత్తోటి పొద్దుగాల బువ్వ (నాష్టా) స్కీమ్‌ను కూడా స్టార్ట్ చేసింన్రు. ఎమ్మెల్యే సారు కూడా పిల్లల పక్కన కూసొని వాళ్లతోటి కలిపి ఇడ్లీ, వడ తిన్నరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏమన్నారంటే.."ప్రైవేటు స్కూళ్లకు ఏమాత్రం తీసిపోకుండా మన ప్రభుత్వం బడులను తయారు చేయడానికి నావంతుగా నేను కష్టపడుతున్నానని అన్నడు. సర్కారు బడుల పిల్లల సంఖ్యను పెంచేటందుకు ప్రతి ఒక్కరూ లీడర్ల పనిచేయాలని చెప్పిండు. ఈ ముచ్చటలల్ల మండల విద్యాధికారి వి.కృష్ణమూర్తి, స్కూల్ హెచ్ఎం పి.వెంకట్‌రెడ్డి, టీచర్ వసంత తో పాటు ఇంకా చాలా మంది పాల్గొన్నారు..

# తాగు నీటి తిప్పలు తప్పిస్తా..

## - మాజీ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 15:** అంబర్‌పేట డివిజన్‌ల జనాలకు తిప్పలు లేకుండా తాము నిరంతరం కష్టపడుతున్నామని మాజీ కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. ఇయ్యాల సోమవారం నాడు డివిజన్ పరిధిలోని కొన్ని ఏరియాలల్ల మంచినీళ్లు సరిగ్గా రావట్లేదని, 'లో ప్రెషర్' తోటి వస్తున్న స్థానిక జనాలు ఆయనకు మొరపెట్టుకున్నారు. జనాల ఫిర్యాదుతోటి విజయ్ కుమార్ గౌడ్ గదే సమయానికి ఆయా ప్రాంతాలకు తిరిగి పరిస్థితిని దగ్గరుండి చూసారు. నీళ్ల సమస్య ఎందుకు వస్తుందో తెలుసుకొని, వెంటనే ఇక్కడి నీటి బోర్డు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా



ఆయన జనాలకు ఏమని హామీ ఇచ్చారంటే:"రేపు మల్ల మంచినీళ్లు వదిలే టైం వరకల్లా ఈలో ప్రెషర్ సమస్యను పక్కాగా పరిష్కరిస్తాం. జనాలకు నీళ్ల తిప్పలు రాకుండా చూస్తాం." అని చెప్పిండు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ జనాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్కారు బడులల్ల పొద్దుగాల బువ్వ స్టార్ట్..

- పిల్లలంతా ఖుషీ ఖుషీగా బడిబాట..
- అమావాస్య ఎఫెక్ట్.. పాఠశాలల్లో తగ్గిన హాజరు శాతం !



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 15:** ఎండకాలం సెలవులు ముగిసిపోవడంతోటి ఈరోజు తెలంగాణవ్యాప్తంగా బడులన్నీ మల్ల కలకలలాడుతూ తెరుచుకున్నాయి. కొత్త చదువుల సంవత్సరం మొదటి రోజే రాష్ట్ర ప్రభుత్వం బడి పిల్లల కోసం ఓ సూపర్ స్కీమ్‌ను తెచ్చింది. పొద్దుగాలే పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ పెట్టే కార్యక్రమం మొదలైంది.. రాష్ట్రంలో ఉన్న 1,269 సర్కారు బడులల్ల ఈ స్కీమ్‌ను అమలు చేస్తుండగా.. దీనివల్ల దాదాపు దాదాపు 27 లక్షల మంది పిల్లలకు కడుపు నిండనుంది. ఈ స్కీమ్ కింద పిల్లలకు వారంలో మూడు రోజులు పాలు, మిగిలిన మూడు రోజులు రాగి మాల్ట్ (రాగి జావ) ఇస్తారు. ప్రీ–ప్రైమరీ (ఎల్కేజీ, యూకేజీ) నుంచి ఇంటర్మీడియట్ దాకా చదివే పిల్లలందరికీ ఈ పొద్దుగాల బువ్వ అందుతుంది. అట్లనే, ఇప్పటిదాకా నడుస్తున్న మధ్యాహ్నం బువ్వ స్కీమ్‌ను ఇక నుంచి జూనియర్ కాలేజీ పిల్లలకు కూడా ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. పిల్లల పౌష్టికాహార లోపం లేకుండా చూడాలని, పిల్లలంతా రోజూ బడికి వచ్చేటట్టు చేయాలనేదే ఈ స్కీం ముచ్చట అని అధికారులు చెబుతున్నారు. ఈ 2026–27 రాష్ట్ర బడ్జెట్‌లనే ఈ స్కీమ్ గురించి చెప్పిన సంగతి తెలిసిందే. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ప్రభుత్వం హైస్కూల్‌ల రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు వచ్చి ఈ స్కీమ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. గదే చేత్తోటి పిల్లలకు కొత్త బుక్కులు కూడా పంచిన్రు. చాలా రోజుల తర్వాత బడులు తెరుచుకోవడంతోటి బడులన్నీ నవ్వులతోటి మురిసిపోయాయి. కొత్త బట్టలు, కొత్త బ్యాగులు వేసుకొని పిల్లలంతా ఖుషీ ఖుషీగా బడిబాట పట్టిన్రు.....కాగా..ఇయ్యాల తొలి రోజు అమావాస్య కావడంతో ఆ ఎఫెక్ట్ పాఠశాలల్లో పడడంతొ హాజరు శాతం సగం వరకు తగ్గింది..

# డ్రగ్స్ తయారు చేస్తున్న పెద్ద ముఠా గుట్టు రట్టు..

## రూ.50 లక్షల మాల్ పట్టుకున్న 'ఈగల్ టీం'!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 15:** మన నగర శివర్లలోని అబ్దుల్లాపూర్‌మెట్‌ల అత్యంత డేంజరస్ 'ఎండీఎంఏ' డ్రగ్స్ తయారు చేస్తున్న పెద్ద ముఠా గుట్టును 'ఈగల్ టీం' పోలీసులు రట్టు చేశారు. సోమవారం నాడు డ్రగ్స్ తయారు చేస్తుండగా నరేష్, మత్స్యగిరి అనే ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ గ్యాంగ్‌ల సంతోష్ సింగ్ (రాజు/రాజేష్), విజయ్, అశ్విని పాఠక్ అనేటోళ్లు మెయిన్ లీడర్లుగా ఉన్నారని పోలీసులు చెప్పారు. వాళ్ల దగ్గరి నుంచి దాదాపు రూ. 50 లక్షల విలువ చేసే మెఫెడ్రాన్



డ్రగ్స్‌తోటి పాటు, దాన్ని తయారు చేస్తే కెమికల్స్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. అట్లనే రూ. 50 లక్షల ఆ డ్రగ్స్ ఫ్యాక్టరీని కూడా విలువైన సీజ్ చేసారు. ఈ నరేష్, కీసర మత్స్యగిరి అనేటోళ్లు గత కొన్ని ఏండ్ల నుంచి పోలీసుల కండ్ల మట్టి కొట్టి తప్పించుకు తిరుగుతున్నారని ఈగల్ టీం చెప్పింది. వీళ్లు మామూలు కెమికల్ సైంటిస్ట్‌ల లెక్క కెరీర్ స్టార్ట్ చేసి.. మెల్లగా ఇంటర్నేషనల్ డ్రగ్స్ ముఠా సభ్యులుగా ఎదిగినరట. వీళ్లకు పాత క్రిమినల్ రికార్డు కూడా ఉంది. గతంలో మర్డర్లు, దొంగతనాలు చేయడమే కాకుండా.. రియల్ ఎస్టేట్ బిజినెస్ కూడా చేసింది. చివరకు ఎక్కువ పైసల కోసం ఇట్లా డ్రగ్స్ తయారు చేయడంతో పాటుగా మారిన్రని పోలీసులు వివరించారు.

# దేశం కోసం గట్టిగ కష్టపడుతుండు..

## కిషన్‌రెడ్డిపై మోదీ సార్ పొగడ్తల వర్షం!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 15:** కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి సారు



పుట్టినరోజు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనపై ప్రశంసల వర్షం కురిపించారు. దేశ ప్రగతి కోసం అంకితభావంతోని, నిఖార్సైన లీడర్ లెక్కతో పనిచేసే నాయకుడని కిషన్‌రెడ్డిని మోదీ కొనియాడిన్రు. బొగ్గు, గనుల రంగాలను బలోపేతం చేయడానికి కిషన్‌రెడ్డి చేస్తున్న కష్టాన్ని మెచ్చుకున్నారు. ఇయ్యాల సోమవారం నాడు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా కిషన్‌రెడ్డికి బర్త్‌డే శుభాకాంక్షలు చెప్పారు.. ఆయన చాలా కష్టపడే తత్వమున్న నాయకుడని మెచ్చుకున్నారు. కొత్త సంస్కరణలు, మంచి పాలసీలతోటి బొగ్గు, గనుల రంగాల్లో మార్పులు తెచ్చేటందుకు ఎంతో ప్రయత్నం చేసిండని ప్రశంసించారు. కిషన్‌రెడ్డి గారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతోటి నిండు నూరేళ్లు ఉండాలని మోదీ దేవుడిని కోరుకున్నారు.

### అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్‌ల శుభాకాంక్షల ముచ్చట:

కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా కిషన్‌రెడ్డికి గట్టిగనే బర్త్‌డే విశేషాలు చెప్పారు. దేశాన్ని ఇంధన రంగంలో ఎవరిమీద ఆధారపడకుండా రూపొందించాలన్న మోదీ సార్ కలని నిజం చేయడంలో కిషన్‌రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఇక .. మంత్రి రక్షణ రాజ్‌నాథ్ సింగ్ సైతం కిషన్‌రెడ్డి చేసిన సేవను మెచ్చుకున్నారు. బొగ్గు, గనుల రంగాల డెవలప్‌మెంట్, మోడ్రనైజేషన్ కోసం ఆయన పడుతున్న కష్టం దేశ పురోగతికి ఎంతగానో దోహదపడుతోందని పేర్కొన్నారు. వీళ్లతోటి పాటు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ప్రహ్లాద్ జోషి, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో సహా చాలా మంది పెద్ద లీడర్లు కిషన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ప్రజాసేవలో ఆయన ఇంకా మస్తు విజయాలు సాధించాలని మనసారా కోరుకున్నారు.

# రేవంత్ రెడ్డి చేతగానితనంతోనే మెట్రో ఫేజ్-2 ఆగింది.. కేటీఆర్ నిప్పులు!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 15:** మెట్రో ఫేజ్ –2కు పర్మిషన్లు రాకపోవడం సీఎం రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గట్టిగనే అన్నరు. రాష్ట్ర హక్కుల కోసం ఢిల్లీల ప్రధాని మోదీని నిలదీసి అడిగే దమ్ము లేని అసమర్థుడు రేవంత్ రెడ్డి అని విమర్శించిండు.

అక్కడ ప్రధానిని ఏమీ అడగలేక, ఇక్కడ తమ మీద నిందలు వేసే నీచమైన ప్రయత్నాలు ఆమె కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేసిండు. మెట్రో ప్రాజెక్టును ఇట్లా ఆగం చేస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి జనాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తమ బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే 72 శాతం మెట్రో పనులను కంప్లీట్ చేశామని గుర్తు చేసిన కేటీఆర్.. మిగిలిన 28 శాతం పనులను పూర్తి చేయకుండా ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం గాలికొదిలేసిందని అన్నారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసమే మెట్రో రెండో దశను ఇట్ల మార్చేశారని ఆరోపించారు.

రేవంత్ రెడ్డి ఇప్పటిదాకా 71 సార్లు ఢిల్లీకి చుట్టపు చూపుగానా.. మెట్రో ఫేజ్ –2 పర్మిషన్లు మాత్రం సాధించలేకపోయారని కేటీఆర్ ఎద్దేవా చేశారు..



# పిల్లలకు నాష్టా పెట్టి, బుక్కులు పంచిన మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 15:** ఎండకాలం సెలవులు ముగిసిపోవడంతోటి ఇయ్యాల మన తెలంగాణల బడులన్నీ మల్ల తెరుచుకున్నయి. ఈసారి సర్కారు బడులే పిల్లల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఓ మంచి పనికి శ్రీకారం చుట్టింది. పిల్లలు ఆకలితో ఉండొద్దని పొద్దుగాలనే బడిల అల్పాహారం పెట్టే పథకం స్టార్ట్ చేసింది. ఈ ముచ్చటలో భాగంగా.. హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ బడికి వచ్చి పిల్లలందరికీ చేతులార స్కూల్ బుక్కులు, కొత్త యూనిఫామ్ డ్రెస్సులు పంపిణీ చేసింది.



ఈ సందర్భంగా ఆమె ఏమన్నారంటే.. "సర్కారు బడులల్ల చదివే పేద పిల్లలకు తిండితోటితో పాటు మంచి చదువు అందాలనేదే ప్రభుత్వ ఉద్దేశం అన్నది. బడులు తెరుచుకున్న మొదటి రోజే పిల్లలకు బుక్కులు, డ్రెస్సులు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నది."ఈ ప్రోగ్రామ్‌ల స్కూల్ హెడ్‌మాస్టర్, టీచర్లు, బడి పిల్లలతోటి పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సక్సెస్ చేసారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

# భారీ లాభాలతో దేశీయ మార్కెట్లు..

## సెన్సెక్స్ 736 పాయింట్ల జంప్, నిఫ్టీ 23,850

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్ జూన్ 15:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో పాటు అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందంపై వచ్చిన ప్రకటనలు ప్రపంచ మార్కెట్లలో సానుకూల వాతావరణాన్ని సృష్టించాయి. దీంతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు గణనీయంగా తగ్గాయి. ప్రపంచ ఇంధన సరఫరాకు కీలకమైన హర్మూజ్ జలసంధి తిరిగి తెరుచుకునే అవకాశాలు పెరగడంతో ఇన్వెస్టర్లలో నమ్మకం పెరిగింది. దాదాపు నాలుగు నెలలుగా కొనసాగుతున్న భౌగోళిక ఉద్రిక్తతలు సద్దుమణుగుతాయన్న ఆశాభావంతో దలాల్ స్ట్రీట్‌లో కొనుగోళ్ల జోరు కనిపించింది. సెన్సెక్స్ ఒక దశలో 1,200 పాయింట్లకు పైగా ఎగిసిపడగా, చివరి గంటల్లో లాభాల స్వీకరణతో కొంత ఒత్తిడి ఎదురైంది. అయినప్పటికీ బలమైన లాభాలతోనే ముగిసింది. నిఫ్టీ కూడా 23,850 పాయింట్ల ఎగువన స్థిరపడింది.






## చీఫ్ ఎలక్షన్ కమిషనర్ల విషయంలో కాంగ్రెస్ ఆరోపణలు సరికావు : రామచందర్‌రావు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 15:** చీఫ్ ఎలక్షన్ కమిషనర్ల విషయంలో కాంగ్రెస్ ఆరోపణలు సరికావని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు పేర్కొన్నారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్లకు గతంలో కాంగ్రెస్ పార్టీ పద్మ పురస్కారాలు ఇచ్చిందని గుర్తు చేశారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్లకు గతంలో కాంగ్రెస్ పార్టీ పదవులు కూడా ఇచ్చిందని, రిటైర్ అయిన సీఈసీలకు ఎన్డీఏ ప్రభుత్వం ఎలాంటి పదవులు ఇవ్వలేదని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ గతంలో 12 సార్లు జరిగిందన్న రామచందర్‌రావు, కాంగ్రెస్ ఎప్పుడు గెలిచినా బోగస్ ఓట్లతోనే గెలిచిందని ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో రోహింగ్యాల ఓట్లను అక్రమంగా నమోదు చేశారని, ఎస్ఐఆర్‌లో ప్రతి పార్టీ వారి తరఫున ఇద్దరు బీఎల్ఏలను నియమించుకుంటుందన్నారు. ఏమైనా అభ్యంతరాలుంటే ఆయా పార్టీల బీఎల్ఏలు వెంటనే చెప్తారని, ఎస్ఐఆర్‌లో దొంగ ఓట్లు, డూప్లికేట్ ఓట్లను మాత్రమే తొలగిస్తారని స్పష్టం చేశారు.




## దేశ ఆర్థిక వ్యవస్థ బాగానే ఉంది.. కానీ..:

### - మంత్రి నిర్మలా సీతారామన్



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్ జూన్ 15:** భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు సంతృప్తికరంగానే ఉందని, అయితే ఈ వృద్ధిని తేలిగ్గా తీసుకోవద్దని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దీర్ఘకాలికంగా వృద్ధిని కొనసాగించాలంటే నిరంతర ఆవిష్కరణలు, సంస్కరణలు, వ్యవస్థల బలోపేతం చాలా అవసరమని ఆమె స్పష్టం చేశారు. ఇవాళ జరిగిన 'మైండ్‌మైన్ సమ్మిట్ 2026'లో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. "మన దేశం ఆర్థికంగా బాగానే రాణిస్తోందని నాకు తెలుసు. కానీ, మన పనితీరును మనం నిరంతరం జాగ్రత్తగా విశ్లేషించుకోవాలి. ఇంకా ఎక్కడ మెరుగుపరుచుకోవాలో గుర్తించాలి" అని అన్నారు. కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే సరిపోదని, స్థిరమైన, సమ్మిళిత అభివృద్ధి కోసం బలమైన సంస్థలు, సమర్థవంతమైన విధానాలు, పటిష్ఠమైన మద్దతు వ్యవస్థలు ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు.




## మెట్రో సెకండ్ ఫేజ్‌కు నిధుల విషయంలో ఇబ్బందులు

### - సీఎం రేవంత్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 15:** హైదరాబాద్‌కు అంతర్జాతీయ సౌకర్యాలతో రవాణా సదుపాయం ఉండాలనే మెట్రో రైలు నిర్మాణం - రూ.15 వేల కోట్లతో పూర్తికావాల్సిన మెట్రో రైలు నిర్మాణం రూ.22 వేల కోట్లకు పెరిగిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలు ప్రయాణించాల్సిన ప్రాంతాల్లో మెట్రో విస్తరణ జరగలేదని ఆరోపించారు. హైదరాబాద్‌కు అంతర్జాతీయ సౌకర్యాలతో రవాణా సదుపాయం ఉండాలనే ఆలోచనతో గతంలో దేశంలోనే కీలకమైన హైదరాబాద్ మెట్రో రైలు నిర్మాణం గురించి చర్చ జరిగిందని గుర్తు చేశారు. రూ.15 వేల కోట్లతో పూర్తికావాల్సిన మెట్రో రైలు నిర్మాణం రూ.22 వేల కోట్లకు పెరిగిందని తెలిపారు. మెట్రో రైలు నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందుగా ఉన్నాయని పేర్కొన్నారు. సెకండ్ ఫేజ్‌లో మెట్రో విస్తరణ అనుమతి కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చామని, ప్రతి ఏడాది రూ.400 కోట్ల నష్టం వస్తుందని ఎల్అండ్‌టీ చెప్పిందని, ఆర్థిక ఇబ్బందుల వల్ల మెట్రో విస్తరణకు ఎల్అండ్‌టీ ఒప్పుకోలేదని వివరించారు. రూ.30 వేల కోట్ల ఎల్అండ్‌టీ ఆస్తులను రూ.15 వేల కోట్లకు ప్రభుత్వం కొనుగోలు చేసిందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మెట్రో నిర్మాణానికి కిలోమీటర్‌కు రూ.350 కోట్లు ఖర్చు అవుతుందని, ఎల్అండ్‌టీకి రూ.13,600 కోట్ల అప్పు ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ అధికారులు భాగస్వాములుగా ఉన్నారని, తక్కువ వడ్డీకి రుణాలు తీసుకోవాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని పేర్కొన్నారు. గతంలో కేసీఆర్‌కు రూ.లక్షా 52 వేల కోట్లు అప్పుగా ఇచ్చారని, గతంలో కేసీఆర్‌కు ఆర్‌ఈసీ రూ.1.61 లక్షల కోట్లు అప్పులు ఇచ్చిందని, ఎలాంటి గ్యారెంటీ లేకుండా రూ.3.15 లక్షల కోట్లు అప్పుగా ఇచ్చారని తెలిపారు.




## నీట్ అభ్యర్థులకు బిగ్ అలర్ట్..

### ఫీజు రీఫండ్ అప్‌డేట్ విడుదల

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్ జూన్ 15:**

నీట్ యూజీ అభ్యర్థులకు జాతీయ పరీక్షల సంస్థ కీలక ప్రకటన విడుదల చేసింది. అభ్యర్థుల అప్లికేషన్ ఫీజు రీఫండ్ ప్రక్రియకు సంబంధించి కీలక సూచనలు చేసింది. అభ్యర్థులు అధికారిక పోర్టల్‌లో నమోదు చేసిన బ్యాంక్ అకౌంట్ వివరాల ఆధారంగానే రీఫండ్ సొమ్ము నేరుగా వారి అకౌంట్లలో జమ చేయబడుతుందని స్పష్టం చేసింది. ఎలాంటి ఆలస్యం లేకుండా డబ్బులు జమ కావాలంటే, పోర్టల్‌లో ఇచ్చిన బ్యాంక్ వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో అభ్యర్థులు ఒకసారి సరిపోల్చుకోవాలని సూచించింది. అయితే, రీఫండ్ త్వరగా వచ్చేలా చేస్తామంటూ వచ్చే నకిలీ ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఆన్‌లైన్ లింకుల పట్ల అభ్యర్థులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. రీఫండ్ ప్రక్రియ కోసం ఎప్పుడూ కూడా అభ్యర్థులు ఓటీపీ (OTP)లు, పాస్‌వర్డ్‌లు, యూపీఐ (UPI) పిన్‌లు అడగదనని ఎన్‌టీఏ అధికారులు వెల్లడించారు. ఇక బ్యాంక్ డీటెయిల్స్ అప్‌డేట్ చేయడంలో ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్న వారికి, పొరపాటున తప్పుడు డీటెయిల్స్ ఇచ్చిన వారికి చీూా ఒక గుడ్ న్యూస్ చెప్పింది. పరీక్ష ముగిసిన తర్వాత తప్పులను సరిదిద్దుకుని, సరైన బ్యాంక్ వివరాలను నమోదు చేయడానికి మరో అవకాశం కల్పిస్తామని అధికారిక ప్రకటన విడుదల చేసింది.




## ఈ నెల 18న తెలంగాణ కేబినెట్ భేటీ!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 15:**

ఈ నెల 18న తెలంగాణ కేబినెట్ భేటీ కాబోతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు మంత్రి మండలి సమావేశం జరగనుంది. మెట్రో టేకోవర్?పై సందిగ్ధత ఏర్పడడంతో నెక్స్ట్ ఏం చేయాలన్న అంశంతో పాటు రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలపై ప్రభుత్వం మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకోనుంది. వ్యవసాయం, సాగునీటి ప్రాజెక్టులతో పాటు పలు కీలక అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. త్వరలో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగాల్సి ఉన్నందునా ఈ అంశంపై కూడా మంత్రి వర్గంలో చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే గురువారం జరగబోయే రాష్ట్ర కేబినెట్ సమావేశం ఎలక్ట్రానిక్ విధానంలో జరగనుంది. రాష్ట్రంలో ఇకపై ఈ-కేబినెట్ మీటింగ్స్ నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించిన నేపథ్యంలో అధికారులు ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయనున్నారు. పరిపాలనలో పేపర్ లెస్ విధానం తీసుకురావాలని సీఎం అధికారులకు సూచించారు.

## ఇరాన్ -అమెరికా ఒప్పందంలో ఇజ్రాయెల్ 'నిప్పులు'..

### గంటల వ్యవధిలోనే లెబనాన్ సరిహద్దుల్లో బాంబుల మోత!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్ జూన్ 15:** అంతర్జాతీయంగా దౌత్యపరమైన చర్చలు ఫలించి, ఇరాన్ – అమెరికా మధ్య కీలక ఒప్పందం ఖరారై 24 గంటలు కూడా గడవకముందే ప్రాంతీయ ఉద్రిక్తతలు మళ్లీ రాజుకున్నాయి. దక్షిణ లెబనాన్



లక్ష్యంగా ఇజ్రాయెల్ దళాలు మరోసారి విరుచుకుపడ్డాయి. ఇజ్రాయెల్ సైన్యం అక్కడ భారీస్థాయిలో వైమానిక, ఫిరంగి దాడులకు పాల్పడినట్లు లెబనాన్ వర్గాలను ఉటంకిస్తూ ఇరాన్ అధికారిక వార్తా సంస్థ 'ఐఆర్ఐబి' వెల్లడించింది. దక్షిణ లెబనాన్‌లోని కీలక ప్రాంతాలైన జౌతార్, మార్కబా, ఖియామ్ నగరాలపై ఇజ్రాయెల్ ఏకకాలంలో దాడులు జరిపినట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. యుద్ధ విమానాలతో బాంబుల వర్షం కురిపించడంతో పాటు, సరిహద్దు వెంబడి ఫిరంగి దాడులతో ఇజ్రాయెల్ సైన్యం విరుచుకుపడటంతో ఆయా ప్రాంతాల్లో తీవ్ర భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.




## గోల్కొండలో ఘోరం..

### యూట్యూబర్‌ను వెంటాడి చంపిన వైనం..!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 15:**

హైదరాబాద్‌లోని గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోరమైన పరువు హత్య ఉదంతం వెలుగు చూసింది. కేవలం ప్రేమ వివాహం చేసుకున్నాడనే కక్షతో ఒక యువ యూట్యూబర్‌ను నడిరోడ్డుపై దారుణంగా కొట్టి చంపిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మసూద్ అనే యూట్యూబర్ గత 2025లో రుక్షార్ బేగం అనే యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. అయితే, వీరి ప్రేమ వివాహాన్ని యువతి కుటుంబ సభ్యులు మొదటి నుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ మసూద్‌పై పగ పెంచుకున్నారు. ఈ క్రమంలోనే నాలుగు రోజుల క్రితం ప్రియురాలి కుటుంబ సభ్యులు పథకం ప్రకారం మసూద్ ఇంటికి వచ్చి కర్రలు, ఇనుప రాడ్లు, , కత్తులతో ఒక్కసారిగా దాడికి తెగబడ్డారు. నడిరోడ్డుపైనే ఆయనను తీవ్రంగా గాయపరిచి రక్తం మడుగులో ముంచి కిరాతకంగా హతమార్చారు.



## గాంధీభవన్‌లో మళ్ళీ రచ్చ..

### జహీరాబాద్ కాంగ్రెస్ నేతల లొల్లి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 15:**

హైదరాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం గాంధీభవన్ గొడవలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. క్రమశిక్షణతో వ్యవహరించాల్సిన నేతలు ఏకంగా పార్టీ స్టేట్ కార్యాలయంలోనే బాహాబాహీకి దిగుతూ రచ్చ చేస్తున్నారు. గత నెలలో మల్లురవితో ఆ పార్టీ కార్పొరేటర్లు గొడవకు దిగగా రెండు వారాల క్రితం ఏకంగా మంత్రి, ముఖ్య నేతల ఎదుటే ఫిరోజ్ ఖాన్, ఉస్మాన్ హజ్రీ కొట్లాటకు దిగడం కలకలం రేపింది. ఈ ఘటనలు మరువక ముందే తాజాగా ఇవాళ గాంధీభవన్?లో జహీరాబాద్ నేతలు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ నేత, జహీరాబాద్ నియోజకవర్గం ఇన్ చార్జి చంద్రశేఖర్?కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చంద్రశేఖర్ పార్టీకి తీవ్ర నష్టం కలిగిస్తున్నారని, పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికే పదవులు ఇస్తున్నారంటూ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. వెంటనే అతడిని పదవి నుంచి తొలగించాలని నినాదాలు చేశారు. ఈ క్రమంలో అక్కడ పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీసింది.

## ప్రపంచానికి ఊరట

### అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం

### - హర్మూజ్‌పై ఆంక్షల ఎత్తివేత

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 15:** అమెరికా-ఇరాన్ మధ్య నెలలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలికే దిశగా కీలక పరిణామం జరిగింది. ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అటు




ఇరాన్? కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. ఈ నెల 19న స్విట్జర్లాండ్‌లో ఒప్పందంపై సంతకాలు జరగనున్నాయి. డీల్?లో భాగంగా ఎలాంటి సుంకాలు లేకుండా హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవనున్నారు. హర్మూజ్‌లో నౌకాదళ దిగ్బంధనాన్ని తక్షణమే తొలగిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరా మళ్లీ యథావిధిగా సాగుతుందని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ట్రంప్ తన అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ 'ట్రూత్ సోషల్' వేదికగా వెల్లడించారు.


## భారత్, స్లోవేకియా బంధాలకు కొత్త అధ్యాయం

### - సమగ్ర భాగస్వామ్యానికి శ్రీకారం - మోదీ, ఫికో ద్వైపాక్షిక భేటీ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 15:** భారత్, స్లోవేకియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు కొత్త దశలోకి అడుగుపెట్టాయి. రెండు దేశాల మధ్య ఉన్న సంబంధాలను "సమగ్ర భాగస్వామ్యం" (కాంప్రెహెన్సివ్ పార్ట్‌నర్‌షిప్) స్థాయికి పెంచాలని ఇరు దేశాలు నిర్ణయించినట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. స్లోవేకియా రాజధాని బ్రాటిస్లావాలో ఆ దేశ ప్రధాని రాబర్ట్ ఫికోతో జరిగిన ద్వైపాక్షిక చర్చల అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.



భారత ప్రధాని స్లోవేకియాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ చారిత్రక సందర్భంలో తీసుకున్న నిర్ణయం ఇరు దేశాల మధ్య ఉన్న పరస్పర విశ్వాసం, ఉమ్మడి ప్రాధాన్యతలు, భవిష్యత్ దార్శనికతకు ప్రతీకగా నిలుస్తుందని మోదీ పేర్కొన్నారు. "స్లోవేకియా ప్రధాని రాబర్ట్ ఫికో అనుభవజ్ఞుడైన నాయకుడు. భారతదేశానికి నిజమైన మిత్రుడు. ఆయన స్నేహభావం, నిబద్ధత వల్లే రెండు దేశాల సంబంధాలు కొత్త ఎత్తులకు చేరుకున్నాయి" అని మోదీ కొనియాడారు.



## అమెరికా, ఇరాన్ డీల్

### ప్రధాని మోదీ ఏమన్నారంటే?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 15:** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులకు ముగింపు పలికే దిశగా అమెరికా, ఇరాన్‌లు ఒక అంగీకారానికి రావడాన్ని ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ ఘర్షణ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడటమే కాకుండా అనేక దేశాల్లో ప్రాణనష్టం సంభవించిందని ఆయన పేర్కొన్నారు. ప్రాంతీయ శాంతి, స్థిరత్వాల పునరుద్ధరణకు ఈ పరిణామం కీలకంగా మారుతుందని తెలిపారు. ముఖ్యంగా అంతర్జాతీయ సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత నౌకాయానం, వాణిజ్య కార్యకలాపాలకు భరోసా కల్పించడంలో ఇది సానుకూల ఫలితాలు ఇస్తుందని భారత్ విశ్వసిస్తోందన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.



## నువ్వు బీజేపీ ఆడించే తోలుబొమ్మవి..

### పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు మహేష్ గౌడ్ కౌంటర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 15:** తెలంగాణ రాజకీయాల్లో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు మరోసారి దుమారం రేపుతున్నాయి. 'జాతీయ సమగ్రత కోసం సేన ప్రస్థానం' పేరిట ఇవాళ ఢిల్లీలో ఆపార్టీ నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడిన పవన్.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజన విషయంలో వ్యవహరించిన తీరు సరిగా లేదని అప్పటి నుంచి ఇప్పటికీ వారి ధోరణి ఇంకా మారలేదని అన్నారు. తెలంగాణలో జనసేన సభకు అనుమతివ్వకుండా అడ్డుకోవడమే అందుకు ఉదాహరణ అన్న పవన్ ఢిల్లీ మెడలు వంచుతాం.. తడాఖా చూపిస్తామంటూ చాలామంది పెద్దలు మాటలు చెబుతారని అలాంటి నేతలు ఢిల్లీకి రాగానే వెనక్కి తగ్గుతారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలపై తాజాగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. ఇవాళ గాంధీ భవన్ లో మాట్లాడిన ఆయన.. పవన్ కల్యాణ్ పదే పదే కించపరిచే మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఆవిర్భావాన్ని పవన్ కించపరచడం ఇదేం కొత్తేమీ కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# అయ్యో రేవతి.. కొడుకుకు ఈత నేర్పాలనుకుంది.. ఈలోపే ఏమైందంటే..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 15:** చిత్తూరు జిల్లాలో కొడుకుకు ఈత నేర్పాలనుకున్న ఒక తల్లి ప్రయత్నం విషాదాన్ని మిగిల్చింది. కొడుకు తోపాటు ఆ తల్లి ప్రాణాలు పోగొట్టుకునేందుకు కారణం అయ్యింది. వివరాల్లోకి వెళ్తే.. ఎస్ఆర్ పురం మండలం నెలవాయి గ్రామంలో ఉపాధి హామీ ఫారం ఫండ్ నీటి కుంటలో పడి తల్లి, కుమారుడు మృతి చెందారు. నెలవాయి గ్రామానికి చెందిన తల్లి రేవతి, కొడుకు సిద్ధార్థ మృతి చెందారు. రఘుపతి నాయుడు పంట పొలంలోని 10 అడుగుల లోతుగల తార్ పాలిన్ ఫారం ఫండ్ లో ఆదివారం కొడుకు సిద్ధార్థ కు ఈత నేర్పించేందుకు తల్లి రేవతి తీసుకెళ్ళింది.తాడు కట్టి ఈత నేర్పిస్తుండగా తాడు జారి పోయింది. దీంతో కొడుకుతో పాటు తల్లి కూడా నీటి కుంటలో పడి పోయింది. బయటకు రాలేక ఇద్దరూ మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు కుంటలో నుంచి మృతదేహాలను వెలికి తీసి స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు .. ఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ఎస్ఆర్ పురం పోలీసులు డెడ్ బాడీలను పోస్టు మార్టం కోసం చిత్తూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. తల్లి కొడుకు ఇద్దరూ నీటి కుంటలో పడి ప్రాణాలు పోగొట్టుకోవడంతో గ్రామంలో విషాదం చోటు చేసుకుంది.







## కెరీర్‌పై కీలక నిర్ణయం..

### ఇక అలాంటి పాత్రలకే జాన్వీ ప్రాధాన్యం

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 15:** బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. శ్రీదేవి – బోనీ కపూర్ కుమార్తె అయిన ఈ ముద్దుగుమ్మ చాలా కాలం క్రితమే సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఇప్పటికే అనేక చిత్రాల్లో నటించిన జాన్వీ, ఒకటి, రెండు సినిమాలను మినహాయిస్తే ఎక్కువగా గ్లామర్ పాత్రలతోనే ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇటీవలి కాలంలో ఈమె తెలుగులో కూడా వరుస సినిమాలు చేస్తోంది. కొంతకాలం క్రితం 'దేవర పార్ట్ 1' సినిమాలో మెరిసిన జాన్వీ, తాజాగా 'పెద్ది' చిత్రంలో కూడా నటించింది. అయితే ఈ రెండు సినిమాల్లోనూ ఆమె పాత్రలకు నటనకు పెద్దగా స్కోప్ లేకుండా, కేవలం గ్లామర్‌కే పరిమితమయ్యాయని విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం అందాలతోనే ప్రేక్షకులను ఆకట్టుకుంటుందనే విమర్శలను కూడా ఆమె ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో జాన్వీ తన కెరీర్‌లో కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇకపై గ్లామర్ పాత్రలు, కమర్షియల్ సినిమాలకు కాస్త విరామం ఇచ్చి, సీరియస్ మరియు వైవిధ్యమైన పాత్రల్లో నటించడంపై దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది.

## వావ్...దివ్య భారతి అందాలకు.. పోరగాళ్లు ఫిదా..!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 15:** హీరోయిన్ దివ్య భారతి సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ హాట్ హాట్ ఫోటోలను పోస్టు చేస్తూ ఉంటుంది. లేటెస్టుగా ఆమె చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.






## చెలరేగిపోతున్న ..సెక్సీ అక్షర ..!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 15:** ఈమె అక్షర గౌడ. కన్నడ హీరోయిన్. తెలుగులో 'మన్మథుడు2'లో నాగార్జున సరసన మెరిసింది. తమిళ్ సినిమాల్లోనూ తన అందాలతో ముద్ర వేసింది. ఈ క్వారంటైన్ సమయంలో ఘాటైన ఫోటోషూట్లతో హీటెక్కిస్తోంది. ఆ పోజులపై మీరు ఓ లుక్కేయండి.



## చున్నీని సైడ్ చేసి.. నడుము అందాలతో మానస చౌదరి

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 15:** యంగ్ బ్యూటీ మానస చౌదరి 'బబుల్‌గమ్' సినిమాతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఆ సినిమా భారీ విజయాన్ని అందుకోకపోయినా, అందులో తన స్క్రీన్ ప్రెజెన్స్, గ్లామర్‌తో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది.తొలి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ ఆ తర్వాత పలు తెలుగు చిత్రాల్లో అవకాశాలు అందుకుంది. ఇటీవల 'గాయపడ్డ సింహం' మూవీలో కూడా కనిపించి ప్రేక్షకులను మెప్పించింది.ఇక సినిమాల్లోనే కాదు సోషల్ మీడియాలో కూడా మానస తన గ్లామర్‌తో ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తోంది. తాజాగా ఈ ముద్దుగుమ్మకు సంబంధించిన కొన్ని స్టన్నింగ్ ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.





## మళ్లీ అఘోరీ ఎంట్రీ..


### ఈ సారి ఏ అమ్మాయితోనంటే..?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 15:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన 'లేడీ అఘోరీ' అలియాస్ అల్లూరి శ్రీనివాస్ మళ్లీ తెరపైకి వచ్చాడు. గతంలో పలువురు మహిళలను మోసం చేసినట్లు ఆరోపణలతో జైలు పాలైన ఇతడు, తాజాగా మరో యువతితో కలిసి ఉన్న వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. దీంతో ఆ యువతి ఎవరంటూ నెటిజన్లు ఆరా తీస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ వీడియోను షేర్ చేస్తూ.. 'శీనుగా.. నీకు పెండ్లిగాని మగపోరల ఉసురు తలుగుడు పక్కారా' అంటూ ఓ నెటిజన్ తీవ్రస్థాయిలో విమర్శిస్తూ వీడియో పోస్ట్ చేశారు.




## 'డ్రాగన్'లో బాలీవుడ్ స్టార్ బ్యూటీ?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 15:** జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం 'డ్రాగన్' అనే పవర్‌ఫుల్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో హీరోగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా కనిపించనుండగా, ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఇక తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో రుక్మిణి వసంత్‌తో పాటు బాలీవుడ్ స్టార్ బ్యూటీ కృతి సనన్ కూడా కనిపించబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది



## మటన్ బిర్యానే తింటున్న మేక. ఇక మన పరిస్థితి ఏందంటున్న నెటిజన్లు.!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 15:** సోషల్ మీడియాలో ప్రతిరోజూ ఎన్నో వీడియోలు వైరల్ అవుతుంటాయి. అయితే కొన్ని వీడియోలు మాత్రం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తాయి. ప్రస్తుతం అలాంటి ఓ వీడియో నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. సాధారణంగా మేకలు గడ్డి, పచ్చ ఆకులు, పశుగ్రాసం



తింటాయి. కానీ ఈ వీడియోలో కనిపించిన మేక మాత్రం అందుకు పూర్తి భిన్నంగా ప్రవర్తిస్తోంది. మటన్ బిర్యానీని ఎంతో ఇష్టంగా తింటూ కెమెరాకు చిక్కింది.వైరల్ అవుతున్న ఈ వీడియోను మేక యజమానే చిత్రీకరించినట్లు తెలుస్తోంది. ఈ మేకకు గడ్డి, పచ్చని ఆకులపై ఆసక్తి చాలా తక్కువ. గత కొన్ని నెలలుగా చికెన్, మటన్ బిర్యానీ వంటి ఆహారాలనే ఎక్కువగా ఇష్టపడుతోందని చెబుతున్నాడు. ఇంట్లో బిర్యానీ వండిన ప్రతిసారీ అది పరుగెత్తుకుంటూ వచ్చి తన వంతు కోసం ఎదురుచూస్తుందని సరదాగా మేక యజమాని పేర్కొన్నాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు వరుసగా కామెంట్లు చేస్తున్నారు. "ఇది మేకనా లేక సింహమా?", "మేకే మటన్ తింటే ఇక మన పరిస్థితి ఏంటి?" అంటూ కొందరు సరదాగా స్పందించారు. మరికొందరు ఈ వీడియోను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ, ఇలాంటి ప్రవర్తన చాలా అరుదుగా ఉంటుందని కామెంట్ చేస్తున్నారు.

అయితే ఈ వీడియోపై పశువైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మేకలు సహజంగా శాకాహార జంతువులని, వాటి జీర్ణవ్యవస్థ గడ్డి, ఆకులు వంటి ఆహారాన్ని జీర్ణం చేసుకునేలా రూపొందించినట్లు చెబుతున్నారు. మాంసాహార పదార్థాలను తరచూ తినడం వల్ల జీర్ణ సంబంధ సమస్యలు, కడుపు నొప్పి, విరేచనాలు, కాలేయ సంబంధ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.



## కింగ్ నాగార్జున - అనిల్ రావిపూడి..

### ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కాంబో ఫిక్స్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 15:** అనిల్ రావిపూడి.. వరుస హిట్స్ తో దూసుకుపోతున్న దర్శకుడు. సీనియర్ స్టార్ హీరోలు, యువ హీరోలతోనూ సినిమాలు చేస్తున్నాడు. నిన్నటి తరం హీరోలు చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్ లతో అనిల్ రావిపూడి సినిమాలు చేసి సక్సెస్ లు కొట్టారు. దీంతో నాగార్జునతో కూడా సినిమా చేసేస్తే అప్పటి తరం నలుగురు హీరోలతో సినిమా చేసిన ఈ తరం దర్శకుడిగా అనిల్ రావిపూడి సరికొత్త రికార్డ్ కొడతాడు.దీంతో అనిల్ రావిపూడి – నాగార్జున సినిమా ఎప్పుడా అని ఎదురుచూస్తున్నారు ప్రేక్షకులు. గతంలో వార్తలు వచ్చినా అవి రూమర్స్ అని తేలిపోయింది. తాజాగా అనిల్ రావిపూడి నాగార్జునతో సినిమాపై కామెంట్స్ చేసారు. షో ప్రమోషన్స్ లో భాగంగా సీనియర్ నటి రాధ మాట్లాడుతూ.. నేను చిరంజీవి, బాలయ్య, వెంకటేష్, నాగార్జునలతో సినిమాలు చేశాను అంటే అనిల్ రావిపూడి చిరు, బాలయ్య, వెంకటేష్ లతో చేసిన సినిమా పేర్లు చెప్పి.. నాగార్జునతో మనం త్వరలో తీయబోతున్నాం అని అన్నారు. దీంతో ఈ వీడియో వైరల్‌గా మారింది. ప్రస్తుతం అనిల్ రావిపూడి వెంకటేష్ – కళ్యాణ్ రామ్ తో సినిమా చేస్తున్నారు. నాగార్జున తన వందో సినిమా ఓ తమిళ దర్శకుడితో చేస్తున్నారు. ఈ రెండు సినిమాలు అయ్యాక నాగార్జున – అనిల్ రావిపూడి కాంబో ఉంటుందని తెలుస్తుంది.

## రాత్రంతా ఇంట్లోనే ప్రియుడు.. తెల్లారేసరికి భర్త మృతి! అసలేమైందంటే...?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 15:** సోషల్ మీడియా పరిచయం ఓ పచ్చని సంసారంలో నిప్పులు పోసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఏర్పడిన వివాహేతర సంబంధం కోసం ఓ భార్య.. ప్రియుడితో కలిసి భర్తను అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన ఉత్తరప్రదేశ్‌లోని బాగ్‌పట్ జిల్లాలో వెలుగులోకి వచ్చింది. అనంతరం దీనిని పురుగుల మందు వల్ల జరిగిన మరణంగా చిత్రీకరించే ప్రయత్నం చేసినప్పటికీ, సీటీవీ ఫుటేజీ, పోలీసుల దర్యాప్తుతో అసలు నిజం బయటపడింది.బాగ్‌పట్ జిల్లాకు చెందిన సచిన్ దాగర్ (34)కు, రచన అనే మహిళతో వివాహమైంది. అయితే, రచనకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సమీప గ్రామానికి చెందిన సోను అనే యువకుడితో పరిచయం ఏర్పడింది, అది కాస్తా వివాహేతర సంబంధానికి దారి తీసింది. తన భర్త తరచూ వేధిస్తున్నాడనే కారణంతో అతడిని వదిలించుకోవాలని సోను పథకం పన్నారు. శుక్రవారం రాత్రి సోను తెచ్చిన మత్తు మాత్రలను కీర్‌లో కలిపి భర్త సచిన్‌కు తినిపించింది.

అతడు స్పృహ కోల్పోయిన తర్వాత ప్రియుడు సోనును ఇంటికి రప్పించింది. అర్ధరాత్రి వేళ ఇద్దరూ కలిసి దిండుతో సచిన్ ముఖం, మెదడు బలంగా ఉండాలని ఊపిరాడకుండా చేసి హత్య చేశారు. హత్య అనంతరం నిందితుడు సోను తెల్లవారుజామున 3:30 గంటల వరకు ఇంట్లోనే ఉండి ఆ తర్వాత పరారయ్యాడు.భర్త చనిపోయినట్లు నిర్ధారించుకున్నాక, శనివారం తెల్లవారుజామున రచన కుటుంబ సభ్యులకు ఫోన్ చేసింది. పొలంలో పురుగుల మందు పిచికారీ చేయడం వల్ల సచిన్ ఆరోగ్యం క్షీణించిందని నమ్మించింది. వెంటనే ఆసుపత్రికి తరలించిన సచిన్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు గుర్తించారు.అయితే, అంత్యక్రియల సమయంలో సచిన్ మెడపై గాయాలు ఉండటాన్ని గమనించిన కుటుంబ సభ్యులు అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం నివాసం సమీపంలోని సీసీటీవీ ఫుటేజీని



పరిశీలించగా.. రాత్రి వేళ ఒక వ్యక్తి ఇంట్లోకి రావడం, తెల్లవారుజామున బయటకు వెళ్లడం స్పష్టంగా కనిపించింది. దీని ఆధారంగా భార్య రచనను పోలీసులు తమదైన శైలిలో విచారించడంతో ఆమె నేరాన్ని అంగీకరించారు. బాగ్‌పట్ ఎస్పీ సూరజ్ కుమార్ రాయ్ మీడియాతో మాట్లాడుతూ.. "నిందితురాలైన భార్యను అరెస్ట్ చేశాం. పోస్ట్‌మార్టం నివేదిక, సీసీటీవీ ఆధారాలు కేసులో కీలకం. పరారీలో ఉన్న ప్రియుడు సోనును పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించాం, త్వరలోనే అతడిని కూడా అరెస్ట్ చేస్తాం" అని చెప్పారు.

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396